**International Biodiversity conference 2012 Seventh Day on 7th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో ఏడవ రోజు అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సు**

Expressing concern over the dismal performance of various nations vis--vis meeting the biodiversity targets set at the previous Conference of Parties (CoP-10), in Japans Nagoya, the World Wide Fund for Nature (WWF) on Sunday called upon the parties to the convention to make good on the commitments made by them.

The wake-up call came from the international NGO on the eve of the 11th Conference of Parties (CoP-11 ),which begins in the city on Monday following the conclusion of the five-day meeting of parties (MoP-6 ),which began on October 1.
With only 14 of the 192 nations having agreed to the biodiversity targets set two years back in Nagoya, WWF described the tardy rate of progress as being disappointing.

What was agreed in Nagoya had the power to revert the dramatic loss of biodiversity across the globe. But now governments must prove that Nagoya was not just a platform for empty promises. They need to start taking steps and implement the targets and commitments they had agreed upon, said Lasse Gustavsson, WWF Internationals executive director for conservation.

Governments across the globe were urged by WWF to agree to targets to increase funding from all sources including national budgets, international aid and innovative financing mechanisms integrating biodiversity with development.

Governments can only be serious about these targets if they are prepared to invest in achieving them. We need to see the rich countries helping poorer countries and all countries increasing their domestic budgets, said Rolf Hogan, biodiversity policy coordinator at WWF International. Officials from WWF said they were looking forward to supporting the implementation of goals drawn up at CoP-10 by working with governments and other partners of the Convention on Biodiversity (CBD).

The plan, a 10-year framework for action in support of implementation of CBD

and its Aichi Biodiversity Targets (ABT),has been established as the overall framework for biodiversity by United Nations.

Sources said resource mobilisation for action on the 20 biodiversity targets would be top of the agenda at CoP-11.Drawing upon reports and extensive preparatory consultations, including a recent high-level panel on financing convened by India and the United Kingdom, governments will have to agree on targets for financial resource mobilisation, sources said.

ఈ విశ్వంలో జీవమున్న ఏకైక గ్రహం భూగ్రహం. భూగ్రహంలోని కోట్లాది జీవజాతులు పరస్పరం ఆధారపడుతూ జీవించడమే కాకుండా ఆవరణ సంబంధ సమతుల్యతను కూడా కాపాడుతున్నాయి. కాబట్టే పర్యా వరణం సంరక్షించబడుతూ జీవ జాతులు నిరంతరం కొనసాగు తున్నాయి.

భూగ్రహం దాదాపు 460 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడగా మొదటి జీవి సుమారు 380 కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించింది. ఇలా ఆవిర్భవించిన ఏక కణ జీవుల నుండి బహుకణ సంక్లిష్ట జీవులు ఏర్పడటానికి కోట్లాది సంవత్సరాలు పట్టింది. ఈ పరిణామ క్రమం ఫలితమే నేడున్న లక్షలాది జీవజాతుల రకాలు. అయితే మానవ ఆవిర్భావం, అనంతరం ఇతర జీవజాతుల సంఖ్య తగ్గిపోవడం ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. భూగ్రహం మీద సుమారు 10 లక్షల రకాల జీవజాతులున్నట్లు అంచనా. కాని ఇప్పటి వరకు గుర్తించింది కేవలం 3 లక్షలే, అయితే గుర్తించిన ఈ జీవజాతుల సంఖ్య 30% వరకు క్షీణించడం విచారకరం.

సాధారణంగా ఈ భూమ్మీద జన్మించిన ఏ జీవి కూడా శాశ్వతం కాదు. కొంత కాలం జీవించి అంతరించడం ప్రకృతి సహజ ధర్మం. కాని ఆ జీవ జాతి మాత్రం వాటి సంతానం ద్వారా కొనసాగుతుంది. అయితే సంబంధిత జాతిలోని చివరి జీవి కూడా చనిపోతే/చంపితే ఆ జాతి అంతరించినట్లు.

**జీవ వైవిధ్యం అంటే... !**

ఒక నిర్ధిష్ట భౌగోళిక ప్రాంతంలో నిర్ధిష్ట కాలంలో జన్యుపరంగా, జాతుల పరంగా సముదాయాలు పరంగా వున్న వైవిధ్యాన్ని 'జీవ వైవిధ్యం' అంటారు. జీవ వైవిధ్యం వల్ల మిగతా జీవులకు కావాల్సిన ఆవాసం, ఆహారం, ఆనందం, లభిస్తుంది. ఈ సృష్టిలోని ప్రతి జీవి విలువైనదే. పరస్పర ఆధార జీవనంతోనే సమస్త జీవులు మనుగడ కొనసాగిస్తున్నాయి కాబట్టి ఒక జీవ జాతి అంతరించిపోతే అనేక రకాల జీవులు ప్రభావితమవుతాయి. చివరకు పర్యావరణం కూడా సమతుల్యతను కోల్పోతుంది.

**జీవ వైవిధ్య క్షీణతకు కారణాలు**

ప్రకృతిలోని ప్రతి అంశం నిరంతరం మార్పు చెందుతూ ఉంటుంది. మార్పు అనివార్యం కాబట్టి మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా అనుసరణ చెందే జీవులు మనుగడ కొనసాగిస్తాయి. అనుసరణ చెందని జీవులు అంతరించి పోతాయి. ఇది ప్రకృతి వరణం సూత్రం ప్రకారం జరుగుతుంది. ఉదా|| 1పకృతి వైపరీత్యాలు సంభవించడం 2. రుతువుల మార్పు - శీతోష్ణస్థితిలో మార్పు (ఎండ-వాన-చలి) 3. ఆహారపు అలవాట్లలో మార్పు వంటి అంశాలు జీవుల మనుగడ సామర్థ్యాన్ని నిర్ధారిస్తాయి. అయితే యూరప్‌లో ప్రారంభమైన పారిశ్రామిక విప్లవం ప్రభావం వల్ల మానవ జీవన విధానంలో అకస్మాత్తుగా గణనీయమైన మార్పు వచ్చింది. ప్రకృతి వనరుల అన్వేషణ, పారిశ్రామిక ఉత్ప త్తులకు డిమాండ్ పెరగడం విలాసవంతమైన జీవనానికి అలవాటు పడటం. వ్యక్తిగత వాదం పెరిగిపోవడం, బ్రిటీష్ వలస వాద దేశాల్లోని సహజ వనరులను దోచుకోవడం వ్యాపార, వాణిజ్య కార్యకలాపాల ద్వారా ఆధి పత్యాన్ని కొనసాగించాలనే దురుద్దేశం సహ జంగానే ప్రకృతి సంపద, అందులోని జీవ వైవిధ్య క్షీణతకు దారితీసింది.

జీవ వైవిధ్యం క్షీణతకు సహజసిద్ధంగా పర్యావరణ సంబంధ కారకాల కంటే మానవ ప్రేరిత కారకాలే ఎక్కువగా కారణమవుతున్నాయి. మాన వ కార్యకలాపాల వల్ల 89% జీవజాతులు ఆవాసాన్ని కోల్పోయాయి. వీటి వల్ల 0.78% జీవజాతులు అంతరించి పోయాయి. వన్య జీవులను, వాటి ఉత్పత్తులను వాణిజ్య వస్తువులుగా

ఉపయోగించుకోవడం వల్ల 2% జీవులు అంతరించిపోయాయి. మొత్తం మీద వివిధ రకాల కారణాల వల్ల ప్రతి 20 నిమిషాలకు ఒక జీవ జాతి అంతరించిపోయే జాబితాలోకి చేరుతున్నది. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకు 7500 రకాల జీవ జాతులు పూర్తిగా అంతరించిపోయాయి.

**జీవ వైవిధ్యం వల్ల ఉపయోగాలు**

ఈ భూగోళం మీద ఉన్న సమస్త జీవుల మనుగడకు, ఆవరణ వ్యవస్థ సమతుల్యతకు ఆధారం జీవవైవిధ్యతకు మరో మాటలో చెప్పాలంటే ఈ సృష్టి కొనసాగింపునకు జీవ వైవిధ్యం తప్పనిసరి.

జీవ పరిణామం జరగడానికి తద్వారా కొత్త జాతులు ఆవిర్భవించటానికి మానవునితో సహా సమస్త జీవుల అన్ని రకాల అవసరాలను తీర్చటానికి జీవవైవిధ్యం ఒక సాధనంగా ఉపయోగపడుతున్నది. మృత్తిక ఏర్పడుటకు, మృత్తిక క్రమక్షయ నివారణకు జీవ, రసాయన వలయాలు నిరంతరం కొనసాగించటానికి, విభిన్న రకాల జీవులు దోహదపడతాయి.

ఈ విధంగా అనేక ప్రయోజనాలున్న జీవవైవిధ్యాన్ని మానవుడు తన స్వార్థ ప్రయోజనం కోసం దుర్వినియోగం చేయడం వల్ల అనేక జీవజాతులు అంతరించి చివరకు మానవుడుకు అంతరించిపోయే జాబితాలో చేరే ప్రమాదం కూడా లేకపోలేదు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందే కొద్ది మానవుడు ప్రకృతి మీద ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం చేస్తున్నాడు. కాని విశాల పరిధిగల ప్రకృతితో పోలిస్తే మానవుడు లెక్కించడానికి కూడా సరిపోని జీవి. కొండను ఢీకొనాలని ప్రయత్నిస్తే చివరకు తల పగులుతుంది తప్ప. కొండ పగలదు. ఈ సూక్ష్మ సత్యాన్ని గ్రహించని ఆధునిక మానవుడు తన మేధస్సును ఉపయోగించి అనేక పద్ధతులను, పరికరాలను కనుగొని ప్రకృతిలోని వనరు లను తనకు అనుకూలంగా ఉపయోగించుకునే స్వార్థ ప్రయ త్నం వల్ల

వాతావరణంలో అనేక మార్పులు సంభవించి మిగతా జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నది.

**జీవ వైవిధ్యానికి నిలయం -సాగరం**

భూగోళంపై జలావరణకు 70% వరకు ఉండడం, జీవ జాతుల్లో సూక్ష్మ పరిమాణంలో వున్న జీవులే అత్యధిక సంఖ్యలో ఉండటం (పరిణామ క్రమంలో మొదటివి) వల్ల సహజంగానే సముద్రం అత్యధిక జీవ వైవిధ్యానికి నిలయంగా ఉన్నది. ఒక్క మాటలో చెప్పాలంటే భూగోళంపై ఉన్న జీవరాశుల్లో 99% సముద్రాల్లోనే ఉన్నాయి. సముద్రంలో చిన్న, చిన్న సూక్ష్మ కీటకాలు, వృక్ష జంతు ప్లవకాలు మొదలు డాల్ఫిన్స్, షార్క్‌లు నీలి తిమింగలం వంటి అనేక జీవ జాతులున్నాయి. భూమిపై జీవిస్తున్న జీవులకు 50% ఆక్సిజన్‌ను సముద్ర మొక్కలే (వృక్ష ప్లవకాలు) అందిస్తున్నాయి. సముద్ర జీవ సంబంధ రీత్యా అంతులేని ఐశ్వార్యాన్ని అందిస్తుంది. ప్రతి జీవి అత్యంత విలువైనదిగా గుర్తించబడ్డవే. ప్రపంచ జనాభాలో 40% మంది సమ్రుద తీర ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. ప్రపంచ మానవాళి అవసరాల్లో 20% సముద్రాలే తీరుస్తున్నాయి. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పర్యాటక ప్రాంతాలన్నీ సముద్ర తీర ప్రాంతాల్లోనే ఉన్నాయి. వీటిలో ఏటా సగటున 1.37 వేల కోట్ల విలువైన వ్యాపారం జరుగుతున్నది.

**మొక్కలు - ప్రకృతికి మారుపేరు**

జీవ ఆవిర్భావం సముద్రంలో ఏక కణ జీవితో ఆరంభమై నేడు లక్షల సంఖ్యలో జీవజాతులు అభివృద్ధి చెందడానికి ముఖ్యంగా జంతు జాతులు పరిణామం చెందడానికి మనుగడ కొనసాగించడానికి కావల్సిన ఆక్సిజన్‌ను మొక్కలు అంది స్తున్నాయి.

మొక్కలలో సహజసిద్ధంగా జరిగే కిరణజన్య సంయోగక్రియ మొక్కలకు కావల్సిన ఆహారాన్ని సొంతంగా తయారుచేసుకొని స్వయం పోషకాలుగా జీవించటానికి దోహదపడటంతోపాటు ఈ ప్రక్రియలో విడుదలయ్యే ఆక్సిజన్ మిగతా సమస్త జంతు

జాతులకు ప్రధాన శ్వాస వాయువుగా ఉపయోగపడటం. అదే విధంగా జంతువులు విడుదల చేసిన కార్బన్ డై ఆక్సైడ్‌ను మొక్కలు పీల్చుకోవటం వంటి ప్రక్రియలు భూగోళం మీద జీవ మనుగడ కొనసాగింపునకు ఆధారంగా ఉన్నాయని చెప్పవచ్చు.

**జంతు ప్రపంచం - మన జీవనాధారం**

విశ్వ వ్యాప్తంగా వున్న విస్తరించి వున్న జంతువులు మానవుని యొక్క ఆహారం మొదలు ఆనందం వరకు అనేక అవసరాలను తీరుస్తున్నాయి. మానవుడు పుట్టుకతోనే పరాన్న జీవి అయినందున తన అవసరాలకోసం ప్రధానంగా జంతువులపై ఆధారపడుతున్నారు. అడవులలో వున్న వన్య జీవులను మచ్చిక చేసుకొని వాటిని తనకు అనుకూలంగా మలచుకున్నాడు. ముఖ్యంగా వ్యవసాయంలో వివిధ జంతువులను ఉపయోగించుకోవడం మొదలుపెట్టిన తరువాత సాధజంతువుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం మన పరిసరాలలో వున్న కుక్క మొదలు ఏనుగు వరకు అన్ని జంతువులు ఒకప్పుడు వన్యజీవులే.

**జీవ వైవిధ్య సంరక్షణ ఎలా?**

సాధారణంగా జీవ వైవిధ్యాన్ని రెండు రకాలుగా సంరక్షించడం జరుగుతుంది 1. జీవ జాతులు వున్న ఆవాసంలోనే సంరక్షణ 2. ఆవాసేతర సంరక్షణ, మొదటి విధానంలో భాగంగా జాతీయ పార్కులు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు. బయోస్ఫియర్ రిమర్వ్‌లను ప్రత్యేక జంతువుల ప్రాజెక్ట్‌లు సంరక్షణ కేంరందాలను ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఇక రెండవ విధానంలో భాగంగా జంతు ప్రదర్శన శాలలు, బొటానికల్ గార్డేన్స్, జన్యు బ్యాంకులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.